సూర్య

హైదరాబాద్
శుక్రవారం
1 డిసెంబర్ 2023




# సంపాదకీయం



editpage@suryaa.com

ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న సియెర్రా లియోన్ దాని ఆర్థిక కార్యకలాపాలు మైనింగ్ ముఖ్యంగా వజ్రాలపై ఆధారపడింది. వజ్రాల ఉత్పత్తిలో మొదటి పది దేశాలలో ఈ దేశం ఒకటి. ఈ దేశం ప్రపంచంలోని అతిపెద్ద రూటిల్ నిక్షేపాలలో ఒకటిగా ఉంది. రూటిల్ అనేది అత్యంత సాధారణ సహజ రూప మైన టైటానియం డయాక్సైడ్‌తో కూడిన ఆక్సైడ్ ఖనిజం. సహజ వనరులతో ముఖ్యంగా వజ్రం, బంగారం , బాక్సైట్, అల్యూమినియం లతో సమృద్ధిగా ఉన్న దేశం. దాదాపు 18 జాతుల సమూహాలు సియెర్రా లియోన్ లో నివసిస్తున్నాయి. రెండు అతిపెద్ద మరియు అత్యంత ప్రభావవంతమైనవి టెమ్నే మరియు మెండే ప్రజలు. పాఠశాలలు మరియు ప్రభుత్వ పరిపాల నలో ఉపయోగించే అధికారిక భాష ఆంగ్లం. క్రియో అనేది సియెర్రా లియోన్ అంతటా విస్తృతంగా మాట్లాడే భాష, దేశ జనాభాలో 97% మంది మాట్లాడతారు. సియెర్రా లియోన్ పశ్చిమ ఆఫ్రికా యొక్క నైరుతి తీరంలో ఉన్న దేశం . ఇది దాని ఆగ్నేయ సరిహద్దును లైబీరియాతో పంచుకుం టుంది మరియు దేశం యొక్క ఉత్తర సగం గినియాతో చుట్టుముట్టబడి ఉంది . మొత్తం వైశాల్యం 71,740 కి.మీ.సియెర్రా లియోన్కి ఫ్రీటౌన్ రాజధాని మరియు అతిపెద్ద నగరం.

సియెర్రా లియోన్‌లోని మిలిటరీ బ్యారక్‌లు, జైలు, ఇతర ప్రాంతాల్లో ఈనెల 27 తేదీ ఆదివారం నాడు జరిగిన దాడిలో 20 మంది మృతి చెందగా, దాదాపు 2,000 మంది ఖైదీలు పరారైనట్లు ఈ దేశ ఉన్నతాధికారులు సోమవారం తెలిపారు. చనిపోయిన 20 మందిలో 13 మంది సైనికులు, ముగ్గురు దుండగులు, ఒక పోలీసు అధికారి, ఒక పౌరుడు మరియు ప్రైవేట్ సెక్యూరిటీలో పనిచేస్తున్న వ్యక్తి ఉన్నారని ఆర్మీ ప్రతినిధి కల్నల్ ఇస్సా బంగూరా తెలిపారు. రాజధాని ఫ్రీటౌన్ అంతటా

## ఉలిక్కి పడ్డ సియెర్రా లియోన్

దుండగులు కాల్పుల మోత మోగించడంతో పశ్చిమ ఆఫ్రికా దేశం తెల్లవారుజామున భయాందోళనలకు గురైంది.

ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని సాయుధులు దేశ రాజధాని ఫ్రీటౌన్‌లో ఉన్న విల్బర్‌ఫోర్స్ బ్యారక్స్‌లో ఉన్న ప్రధాన మిలిటరీ ఆయుధా గారం పై దాడి చేశారు. పలు జైళ్లపై దాడి చేసి ఆయుధాలను పట్టుకుపో యారు. ఈ సంఘటన తరువాత సియెర్రా లియోన్ దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. దేశవ్యాప్తంగా ఉన్న నివాసితులు ఇంటి లోపల ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దేశంలోని ఏకైక అంతర్జాతీయ విమానాశ్రయా నికి బయటికి వెళ్లే విమానాలు రద్దు చేయబడ్డాయి. అంతర్జాతీయ పత్రికల వార్తల ప్రకారం దేశ సైనికులు భారీ ఆయుధాలతో ఫ్రీటౌన్ నగరంలో మోహరించారు.

ప్రెసిడెంట్ జూలియస్ మాదా బయో దాడికి పాల్పడిన చాలా మంది నాయకులను అరెస్టు చేశామని మరియు ఇతరులను పట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. విచారణ ప్రారంభించినట్లు ముగ్గురిని అరెస్టు చేశారని తెలిపారు. జైలు అధికారులు నివేదిక ప్రకారం, దాడి చేసినవారు చొరబడిన తరువాత పదెంబా రోడ్ సెంట్రల్ జైలు నుండి 1890 మంది ఖైదీలు తప్పించుకున్నారు. ఇప్పటి వరకు 23 మంది తిరిగి వచ్చినట్లు తెలిపారు. పశ్చిమ ఆఫ్రికా ప్రాంతీయ కూటమి ఒక ప్రకటనలో సియెర్రా లియోన్‌లో శాంతి మరియు రాజ్యాంగ క్రమాన్ని భంగపరిచేందుకు మరి యు ఆయుధాలు సంపాదించడానికి కొంతమంది వ్యక్తులు చేసిన కుట్రను ఖండించారు. దాడుల వెనుక ఉన్న సూత్రధారులను ప్రాసిక్యూషన్ చేయా లని పిలుపునిచ్చింది, అదే సమయంలో రాజ్యాంగ విరుద్ధమైన ప్రభుత్వ మార్పును అంగీకరించడం లేదని తెలిపింది. పశ్చిమ ఆఫ్రికా దేశంలోని స్థానిక మీడియా ప్రకారం గత సంవత్సరంలో బయో ప్రభుత్వాన్ని తొలగిం చడానికి మూడు విఫలమైన తిరుగుబాటు ప్రయత్నాలు జరిగాయి. టెలివి జన్ ప్రసంగంలో అధ్యక్షుడు జూలియస్ మాదా బయో ఈ సంఘటనలను భద్రతా ఉల్లంఘన మరియు ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించాడు. సియర్రా లియోన్లో ఈ యేడాది జూన్ నెలలో జరిగిన ఎన్నికల్లో దేశ అధ్యక్షుడిగా జూలియస్ మాదా బయో ఎన్నికయ్యారు.సియెర్రా లియోన్‌లో జూన్ నుండి ప్రెసిడెంట్ బయో తిరిగి ఎన్నికైనప్పటి నుండి రాజకీయ పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. జూన్‌లో వివాదాస్పద సార్వత్రిక ఎన్నికలు ముగిసినప్పటి నుండి సియెర్రా లియోన్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. అంతర్జాతీయ పరిశీలకులచే ఈ ఎన్నికలు వివాదాలతో నిండినవిగాను మరియు తగినంత పారదర్శకత లేని ఎన్నికలుగా అభివర్ణించడం జరిగింది. అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా ప్రకటించబడిన తర్వాత బయో రెండవసారి ప్రమాణ స్వీకారం చేశారు. సియెర్రా లియోన్ నేరుగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు. ఈ దేశం ఏకసభ్య శాసనసభ కలిగిన రాజ్యాంగ గణతంత్రం . సియెర్రా లియోన్ ప్రభుత్వం యొక్క ప్రస్తుత వ్యవస్థ 1991 సియెర్రా లియోన్ రాజ్యాంగం మీద ఆధారపడి ఉంది . సియెర్రా లియోన్‌లో ఆధిపత్య ఏకీకృత కేంద్ర ప్రభుత్వం మరియు బలహీనమైన స్థానిక ప్రభుత్వం ఉన్నాయి . సియెర్రా లియోన్ ప్రెసిడెంట్ నేతృత్వంలోని సియెర్రా లియోన్ ప్రభుత్వ కార్యనిర్వాహక శాఖ విస్తృతమైన అధికారాలు మరియు ప్రభావాన్ని కలిగి ఉంది. సియెర్రా లియోన్‌లో అధ్యక్షుడు అత్యంత శక్తివంతమైన ప్రభుత్వ అధికారి. 1990లలో ఆర్థిక కార్యకలాపాలు మరియు ఆర్థిక మౌలిక సదుపాయాలు తీవ్రంగా క్షీణించాయి. తరువాతి దశాబ్దంలో, దేశంలోని అంతర్యుద్ధంలో అధికారిక ఆర్థిక వ్యవస్థ చాలా వరకు నాశనం చేయబడింది. 1991 మరియు 2001 మధ్య, సియెర్రా లియోన్ అంతర్యుద్ధంలో దాదాపు 50,000 మంది మరణించారు . లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్ల నుండి బలవంతంగా వెళ్లబడ్డారు మరియు అనేకమంది గినియా మరియు లైబీరియాలో శరణార్థులుగా మారారు . 2001లో ఐక్యరాజ్య సమితి దళాలు తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలకు తరలించబడ్డాయి మరియు తిరుగుబాటు సైనికులను నిరాయుధులను చేయడం ప్రారంభించాయి. జనవరి 2002 నాటికి, యుద్ధం ముగిసినట్లు ప్రకటించబడింది. జనవరి 2002లో శత్రుత్వాలు ముగిసినప్పటి నుండి, సియెర్రా లియోన్ కోలుకోవడం ప్రారంభించడానికి బయటి దేశాల నుండి పెద్దఎత్తున సహాయం అందించబడింది. ప్రపంచ దేశాలు ఈ సమయంలో స్పందించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# రాజకీయ సుడిలో నాగార్జున సాగరం

■ సాగర్ ప్రాజెక్ట్ వద్ద కొనసాగుతున్న హైటెన్షన్ ■ 2వేల క్యూసెక్కుల నీళ్లను విడుదల చేసిన ఏపి అధికారులు ■ ఇప్పటికే సాగర్‌లో నీటి నిల్వలు అంతతమాత్రం ■ తాజా విడుదలతో ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్‌కు చేరుకునే అవకాశం ■ ఆందోళన చెందుతున్న తెలంగాణ రైతాంగం ■ నీటి విడుదలకు బ్రేక్ వేసిన తెలంగాణ అధికారులు ■ సాగర్ వద్ద ఉద్రిక్తతపై రాజకీయ దుమారం ■ ఎన్నికల వేళ కేసీఆర్‌కి సహకరించేందుకు జగన్ ప్రయత్నం ■ వరుస ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ అధినాయకత్వం


శ్రీనివాస్ మణికంఠ కలివరపు
99891 50164


నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ దగ్గర బుధవారం నుంచి ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి. నీటి విషయంలో ఏపీ, తెలంగాణ పోలీసుల్ని భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి.. అయితే ఏపీ పంతం నెగ్గించుకుంది. ఎట్టకేలకు నాగార్జున సాగర్ నుంచి ఏపీకి నీరు విడుదలైంది. సాగర్ ప్రాజెక్ట కుడి కాల్వకు నీటిని ఒంగోలు చీఫ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో 2వేల క్యూసెక్కుల నీళ్లను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంతలో తెలంగాణ అధికారులు షాక్ ఇచ్చారు పక్క తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ పై అందరి దృష్టి నెలకొని ఉండగా, మరో పక్క నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇక్కడ రెండు కథనాలు వినబడుతున్నాయి. నాగార్జున సాగర్ డ్యామ్ పై ఏపీ పరిధిలో ఫెన్సింగ్ వేసుకోవడానికి ఇరిగేషన్ అధికారులు పోలీస్ సహకారం కోరగా, వారికి సెక్యూరిటీ కల్పించడానికి వెళ్లిన ఏపీ పోలీసులను తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారని అంటున్నారు. సాగర్ డ్యామ్ పైకి ఏపీ పోలీసులు, ఏపీ ఇరిగేషన్ అధికారులను వెళ్లకుండా తెలంగాణ పోలీసులు గేటు వేసి అడ్డుకున్నారని, ఏపీ వైపు ఉన్న గేటుకు సంబంధించి సెన్సార్‌ను తెలంగాణ పోలీసులు పగులగొట్టారని అంటు న్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో సాగర్ వద్దకు ఏపీ పోలీసులు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీశాయని అంటున్నారు.

ప్రాజెక్ట్ 26 గేట్లలో చెరో 13 గేట్ల వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. ముళ్ళ కంచె, టెంట్లు వేసుకుని బందోబస్తు నిర్వహించారు. ఏపీ వైపు వాహనాలకు రాకుండా ఆ రాష్ట్ర పోలీసులు అడ్డుకుంటున్నారు. తాత్కాలిక విద్యుత్‌తో ఏపీ అధికారులు దౌర్జన్యంగా కుడి కాల్వకు నీటిని విడుదల చేసుకున్నారు. 5వ గేటు ద్వారా గంటకు 500 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదల జరుగుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజ్‌కు చేరుకునే అవకాశం ఉంది. దీంతో తెలంగాణ ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దౌర్జన్యంగా నీటిని విడుదల చేసినంతసేపు లేదు...ఇంతలో తెలంగాణ అధికారులు షాకిచ్చారు. సాగర్ నీటి విడుదలకు బ్రేక్ పడింది. నాగార్జునసాగర్ కు చెందిన 13 గేట్లను స్వాతెలంగాణ, ఏపీ మధ్య నీటి విషయంలో వివాదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, సాగర్ నుండి నీటిని విడుదల చేసేందుకు ఏపీ అధికారులు రాగా, తెలంగాణ అధికారులు అడ్డుకున్నారుట. బుధవారం సాయంత్రం నుండి గుంటూరు, పల్నాడు జిల్లాలోని భారీ గా ఏపీఎస్పీ పోలీసులు మోహరించి అర్ధరాత్రి దాటిని తర్వాత సాగర్ 13వ నెంబర్ గేటు వద్ద ముళల్ కంచెను ఏర్పాటు చేశారు. డ్యామ్ లో 26 గేట్లు ఉన్నాయి. అర్ధరాత్రి సమయంలో దాదాపు 700 మంది పోలీసులు సాగర్ డ్యామ్ పైకి చేరుకోగా, వారిని తెలంగాణ పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఇరు రాష్ట్రాల పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగిందని అంటున్నారు.

ఏపీ పోలీసులు బుధవారం అర్ధరాత్రి దాటాక అక్రమంగా చొరబడి డ్యామ్‌కు ముళ్లకంచెను ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు 26 గేట్లలో సగ భాగమైన 13వ గేట్ వరకు తమ పరిధిలోకి వస్తుందని ఏపీ పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు సుమారు 500 మంది పోలీసు సిబ్బందితో సాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చారు. అడ్డుకున్న డ్యామ్ ఎస్పీఎఫ్ సిబ్బందిపై దాడి చేసి మొబైల్ ఫోన్లను, డ్యామ్ భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. 13వ గేట్ వద్ద ముళ్ల కంచెను ఏర్పాటు చేసి డ్యామ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రెండు రాష్ట్రాలకు చెందిన వందల మంది పోలీసులు అక్కడ భారీగా మోహరించడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. డ్యామ్ పై ఉన్న పరిస్థితిలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సమయంలో అక్కడి సీసీ కెమెరాలను పోలీసులు ధ్వంసం చేశారని ప్రచారం జరుగుతోంది. సమాచారం అందుకున్న మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి డ్యామ్ వద్దకు చేరుకుని ఏపీ పోలీసులతో మాట్లాడారు. డ్యామ్ నిర్వహణ విషయం నీటి పారుదల సాఖ అధికారులకు సంబంధించిన విషయమని, 13వ గేటు వద్ద వేసిన ముళ్ల కంచెను తీసేయాలని సూచించారు. తమ పరిధిలోనే వేసిన కంచెను తీసేయడానికి అంగీకరించకపోవడంతో వెనక్కి వెళ్లిపోయారు. దీంతో ఇరువైపులా భారీగా పోలీసులను మోహరించారు.ధీనం చేసుకున్న ఏపీ పోలీసులు తాత్కాలిక విద్యుత్‌తో నీటిని విడుదల చేశారు....ఆ కాసేపటికే తెలంగాణ అధికారులు విద్యుత్ నిలిపేసి షాకిచ్చారు. మోటార్లకు కరెంట్ సరాఫరా నిలిపివేశారు. దీంతో నీటి విడుదలకు బ్రేక్ పడింది. అయింతే ఏపీ అధికారులు కరెంట్ సరాఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారంపై రాజకీయంగా దుమారం రేగింది. 'తాగు నీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌కి నేడు నీరు విడుదల చేయనున్నాము!' అంటూ సంచలన కామెంట్ పెట్టారు ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు. పోలింగ్‌కు ముందు రోజు కావాలనే సెంటిమెంట్‌ను రగిల్చేందుకే వ్యూహాత్మకంగా వివాదం సృష్టించారని బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు ఫైర్ అయ్యారు. ఈ విషయంపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్..రాజకీయ నాయకులు తొందరపడి వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు.

తెలంగాణ పోలీసుల కంట్రోల్లో ఉన్న నాగార్జునసాగర్ డ్యామ్ కి ఏపీ పోలీసులు వెళ్లడం, అది తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల జరుగుతున్న రోజునే కావడంతో అక్కడ ఏం జరుగుతుంది అన్నది ఉత్కంఠగా మారింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఏపీ ప్రభుత్వ చర్యలపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే సాగర్ వివాదాన్ని తెరపైకి తెచ్చారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఓటమి భయంతో ఇదంతా కేసిఆర్ చేస్తున్నకుట్ర అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గెలుస్తుందన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ డ్రామాకు తెరలేపిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలంగాణ సెంటిమెంట్ ఉపయోగించుకుని ఎన్నికల్లో లబ్ధికి సీఎం కేసిఆర్ పన్నాగాలు పన్నుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, రాష్ట్రంలో పోలింగ్ ప్రారంభమయ్యే ముందు ఇలాంటి అంశాలకు తెరలేపారన్నారు. తెలంగాణ ప్రజలు సమయస్ఫూర్తి ఉన్న వాళ్లు.. సమస్యను అర్థం చేసుకోగలిగే వాళ్లు అని అన్నారు. ఎవరు.. ఎందుకు .. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారనేది కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందని, వ్యూహాత్మకంగానే అలా చేశారని ఆరోపించారు.మెంత్తం తెలంగాణ పోలీసు కంట్రోల్ ఉన్న నాగార్జున సాగర్ డ్యామ్ పైకి ఏపీ పోలీసులు రావడం, అది తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల జరుగుతున్న రోజునే కావడంతో ఏమి జరుగుతుంది అన్నది ఉత్కంఠగా మారింది.

# సుస్థిరాభివృద్ధి దిశగా 'బ్లూ ఎకానమీ'

■ సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగం ■ సముద్ర జలాలపై సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం ■ 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి ■ ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50 శాతం సముద్ర ఆహారం ■ రాబోయే రోజుల్లో 'సన్‌రైజ్ సెక్టార్'గా సముద్రాలు




మధుసూధన్ రెడ్డి. బి
9949700037


2030 నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా 'బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ)' దోహదపడాలని భారత ప్రభుత్వ 'సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ' లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో 'గుంటర్ పౌలీ' రచించిన 'ది బ్లూ ఎకానమీ: 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్' అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీరప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50 శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను "నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్"గా పిలుస్తారు.

**బ్లూ ఎకానమీ అనగా .:** దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్ని 'నీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ' అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి "బ్లూ ఎకానమీ" దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమ ర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి.

**బ్లూ ఎకానమీ అవసరం .:** 'ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు' అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపీలో 3-5 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను 'సన్‌రైజ్ సెక్టార్'గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు.

**బ్లూ ఎకానమీని ప్రభావితం చేసే అంశాలు:** చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏట సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షల మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బ తింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం.

**భారత్‌లో నీలి విప్లవం:** భారత ప్రభుత్వం 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్' పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి 'నీలి కాంతి మిషన్'ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని 'నీలి విప్లవం' పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏట గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7 మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏట 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000 కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది.

**ఇండియాలో నీలి విప్లవ ప్రాధాన్యత:** సముద్ర వనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి. భారత దేశానికి 80 శాతం చమురు సముద్ర ఉపరితల రవాణా ద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5 రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. 'లైఫ్ బిలో వాటర్' అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్ర తీరాల్లో పవన శక్తి ఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి. భారతంలో సముద్ర జల వనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు. పేదరిక నిర్మూలనలో సముద్ర వనరులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి.

**బ్లూ ఎకానమీని పెంచే మార్గాలు:** 'డీప్ సీ మిషన్' ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. 'సాగర్మలా ప్రాజెక్ట్-2015' వేదికగా పోర్టుల టెక్నాలజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి 'ఓ-స్మార్ట్' అనే పథకాన్ని ప్రవేశ పెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను 'ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్' స్థాపించడం జరిగింది. 'బ్లూ గ్రోత్ ఇనిషియేటివ్'లో భాగంగా 'నేషనల్ ఫిషరీస్ పాలసీ' తేవడం మనకు తెలుసు. 2025 నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం, ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్ర జలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. కోస్టల్ ఎకనమిక్ జోన్లను బలోపేతం చేయడం, నూతన జోన్లకు రూపకల్పన చేయడం నిరంతరం జరగాలి. అంతర్జాతీయ సమన్వయంతో పర్యావరణ హిత పరిధిలో సముద్ర సంబంధ వనరులను సద్వినియోగం చేసుకుంటూ పోషకాహార భద్రత, ఉద్యోగ కల్పన, పేదరిక నిర్మూలన, వాతావరణ ప్రతికూల మార్పులను ప్రతిఘటించడం, జీవన ప్రమాణాలను పెంచడం లాంటి సుస్థిర ప్రయోజనాలతో విశ్వ మానవాళి ముందడుగు వేయాలని కోరుకుందాం.

# బాబాల గుట్టురట్టుచేయ్యాలి

బాబాలకు , స్వాములకు ,పీఠాధిపతులు కి మనదేశంలో కొరవ లేదు.బాబాలకు మాతలకు చదువు సంధ్య లతో పనిలేదు . పెట్టుబడి అవసరంలేదు . కావలసిందల్లా ప్రధానులను సయితం బురిడీ కొట్టించగల నాలుగు కంత్రీమాటలు చాలు . ఎక్కువగా వాళ్ళు కాషాయ బట్టలు వేసుకుంటారు. అయితే కొంతమందికి బట్టలుకూడా ఆవసరంలేదు .ఎందుకంటె మనకి దిగంబర బాబాలుకూడా ఉన్నారు . మాటలు రాకపోయినా పరవాలేదు. మౌనబాబాలు ఉన్నారు . మతిస్థిమితం లెకపోయినా పరవాలెదు. పాగల్ బాబాలున్నారు. వీళ్లకువారి తలిదండ్రులు పెట్టినపేర్లు యల్లయ్య ,పుల్లయ్య అనిఉంటాయి. బాబాలగ అయిన తరువాత ప్రేమానందస్వామి ,కామానందస్వామి , నిత్యానందస్వామి అని పేర్లు పెట్టుకుంటారు. అందరి లాగావీరికి జుట్టుపెరుగుతుంది . కొందరు జుట్టుపెంచుతారు , కొందఱు గడ్డంపెంచుతారు. శరీరం ముడతలు పడుతుంది. గోళ్లు పెరుగుతాయి.అందరిలాగా రోగాలొస్తాయి.కానీ మామహిమలతో మీరోగాలు నయం చేస్తామని భక్తులను నమ్మపలుకుతారు. వీరికిరోగమొస్తే సూపర్ స్పెషలిటీ ఆస్పత్రులకుపోతారు. ఒక గారడీవాడు బజారులో చేసేవాటి ని గారడీపనులుఅంటాము . ఇవేపనులను మేజిషన్ చేస్తే మ్యాజిక్కులు అంటాము. ఇవే గారడీపనులను ఒక బాబా చేస్తే మహిమలు అంటారు.ఇలాంటి మతిస్తిమితంలేని , మాటలురాని, చదువుసంధ్యలు లేని బాబాలవద్దకు మన రాష్ట్రపతులూ , ప్రధానులూ , ముఖ్య మంత్రులూ , గవర్నర్లూ , ఐఏఎస్ లు , ఐపియస్ లు , జడ్జీలు సయితం వెళ్ళి దాసోహమనటం చాలా సిగ్గుచేటయినవిషయం.

బాబాలందరూ మానసికరోగులే ! మాకుమహిమలున్నాయి , దివ్యశక్తులున్నాయి అనుకోవడం ఒకరకమైన మానసిక రోగం.స్వతంత్రం రాకముందు ఇలాంటివారు ఎక్కువగా కనపడేవారుకాదు. ఎందుకంటె ప్రజలు తంతారు అన్నభయం ఉండేది. ఏబాబాదగ్గర , ఏపీఠాధిపతి దగ్గర మహిమలూ , మహత్యాలు లేవన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలి. ఏదేశచరిత్ర చూసినా ఏముంది గర్వకారణం అన్నట్లుగా , ఏబాబా అశ్రమం చూసినా ఏముంది ..హత్యలు , అత్యాచారాలు , భూకుంభకొణాలు , మాదకద్రవ్య అమ్మకాలు , చెక్ బౌన్స్ కేసులు తప్ప అన్నట్లుగా , ఆశ్రమలన్నీ ఆద్యాత్మికం పేరుతొ నేరసామ్రాజ్యాలుగా తయారయినాయి. కనుక దేశంలోని బాబాల ఆశ్రమాలన్నిటి గుట్టు రట్టు చేసి , అశ్రమాలను ఫ్రభుత్వం స్వాదీనం చేసుకుని , బాబాలను జైళ్లకు పంపాలనే విదంగా హేతువాద నాస్తిక , అభ్యుదయ సంఘాలు ప్రభుత్వాల ను డిమాండు చెయ్యాలని కోరుతూ ....

నార్నెవెంకటసుబ్బయ్య .9290617819

# ఇంద్రకరణ్ రెడ్డిపై కేసు నమోదు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఎన్నికల నిబంధనలు అతిక్రమించారనే ఫిర్యాదుతో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం ఎల్లపెల్లిలో పార్టీ కండువా వేసుకుని ఇంద్రకరణ్ పోలింగ్ కేంద్రానికి వచ్చారు. కండువాతోనే ఓటు వేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ప్రతిపక్ష నేతలు ఆందోళన నిర్వహించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఈనెల 28న ప్రచారం ముగిసింది. పార్టీ గుర్తులు కనిపించేలా చేయటం, ఫలనా గుర్తుకు ఓటు వేయాలని చెప్పటం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుంది. ఆ నిబంధనలు ఉల్లంఘించి పోలింగ్ కేంద్రానికి ఆయన సింబల్‌తో కూడిన పార్టీ కండువా వేసుకుని వెళ్లటం గమనార్హం. ఆయన తీరుపై ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు.




# చంద్రబాబుకు సుప్రీం కోర్టులో ఊరట

- అప్పటిలోపు మొత్తం తేలిపోతుందా ?
- చంద్రబాబు ఫైబర్‌నెట్ బెయిల్ పిటిషన్‌పై విచారణ
- పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బోస్, జస్టిస్ బేలా త్రివేదీల ధర్మాసనం
- తదుపరి విచారణ డిసెంబర్ 12కు వాయిదా
- అప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోవద్దని ఆదేశం
- ఆలోపు క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెల్లడించే అవకాశాలు



న్యూఢిల్లీ : ఏపీ ఫైబర్‌నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. చంద్రబాబు పిటిషన్‌ను విచారించిన జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేది ధర్మాసనం తదుపరి విచారణను డిసెంబరు 12కు వాయిదా వేసింది. 17ఏ అంశంపై తీర్పు వచ్చిన తరువాతే ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారిస్తామని ధర్మాసనం మరొక సారి స్పష్టం చేసింది. అప్పటి వరకు అరెస్టు చేయవద్దన్న నిబంధన కొనసాగుతుందని, డిసెంబర్ 12 వరకు వరకూ చంద్రబాబుపై ఎటువంటి చర్యలూ తీసుకోకూడదని న్యాయస్థానం ఆదేశించింది. గతంలో జారీచేసిన ఆదేశాలు కొనసాగుతాయని సుప్రీం స్పష్టం చేసింది. 17ఏ అంశంపై తీర్పు ప్రాసెస్‌లో ఉందని జస్టిస్ అనిరుద్ధ బోస్ తెలిపారు. వచ్చే నెల 12 లోపు క్వాష్ పిటిషన్ (17ఏ అంశం)పై తీర్పు వెల్లడించే అవకాశం ఉందని భావిస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేయడంతో అందులో తీర్పు ఇచ్చిన తరువాత దీనిని పరిశీలిస్తామని న్యాయమూర్తులు గతంలో జరిగిన విచారణలో సమయంలో స్పష్టం చేశారు. అక్టోబర్ 13, 17, 20, నవంబర్ 9 తేదీల్లో ఇదే పిటిషన్ ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే, క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెల్లడించవలసి ఉండడంతో ఫైబర్‌నెట్ కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా వాయిదా వేశారు. మరొక వైపు చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన ఖరారైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో పూర్తి స్థాయి బెయిల్ మంజూరు కావడంతో చంద్రబాబు కుటుంబ సమేతంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందుకునేందుకు తిరుమలకు రానున్నారు. శుక్రవారం ఉదయం ముందుగా వరాహస్వామిని దర్శించుకుని అనంతరం శ్రీవారి ఆలయంలోకి ప్రవేశిస్తారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం గాయత్రి అతిథియ గృహానికి చేరుకుని అల్పాహారం స్వీకరించి కొంత సేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం అక్కడి నుంచి రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరతారు. అక్కడి నుండి తాడేపల్లిలోని స్వగృహానికి చేరుకుంటారు. డిసెంబర్ 2న విజయవాడ కనకదుర్గమ్మను చంద్రబాబు దర్శించుకోనున్నారు. 3న సింహాచలం వెళ్లి అప్పన్న స్వామి దర్శనం చేసుకుంటారు. 5న శ్రీశైలం మల్లన్న దర్శనానికి చంద్రబాబు వెళతారు. ఆ తరువాత నుంచి మరొక సారి జిల్లాల పర్యటనకు వెళ్లనున్నారు.



# కామారెడ్డిలో రేవంత్ రెడ్డిని అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కాసేపట్లో ముగియనుంది. ఈనాటి పోలింగ్ సందర్భంగా పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయులు పలు చోట్ల ఘర్షణకు దిగారు. మరోవైపు కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తలపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బూత్ వైజ్ పోలింగ్ స్టేషన్లను రేవంత్ రెడ్డి విజిట్ చేస్తుండగా ఆయనను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా ఇరు వర్గాలు హోరాహోరీగా నినాదాలు చేశాయి. వెంటనే రంగప్రవేశం చేసిన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. దీంతో, అక్కడి పరిస్థితి అదుపులోకి వచ్చింది

## నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీటిని విడుదల చేసిన ఏపీ అధికారులు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ ఎన్నికలు జరుగుతున్న సమయంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. సాగర్ డ్యామ్ పై 13వ గేట్ వరకు ఏపీ పోలీసులు ముళ్ల కంచెలు వేసిన సంగతి తెలిసిందే. డ్యామ్ పై సీసీ కెమెరాలను కూడా ధ్వంసం చేశారు. మరోవైపు సాగర్ కుడి కాలువ నుంచి ఏపీ అధికారులు కిందకు నీటిని విడుదల చేశారు. దాదావు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఒంగోలు చీఫ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు గేట్లను ఎత్తి వేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఏపీ, తెలంగాణ సరిహద్దుల్లో పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. మరోవైపు తెలంగాణ నుంచి వస్తున్న వాహనాలను ఏపీ పోలీసులు అడ్డుకుంటున్నారు. ఏపీ అడ్రస్ ఉన్న ఆధార్ కార్డు ఉంటేనే అనుమతిస్తు న్నారు. ఇతర వాహనాలను వెనక్కి తిప్పి పంపిస్తున్నారు.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 11.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

ALLWYN COLONY-X ROAD: F14687, F16605, F16745, F16784, F17034, F17152, F17191, F17235, F17293. ATTAPUR: F15604, F28103, F28104, F28108, F28285, F28331, F28360, F28384, F28507, F28510, F28518, F28539, F28546, F28562, F28569, F28574, F28654, F28674, F28676, F28677, F28851, F28926, F28937, F28949, F28996, F29021, F29037, F29079, F29093, F29111, F29175, F29291. BALAPUR CROSS ROAD: BCRD#424/T2-MG, BCRD#468/T1-MG, F14965, F16529, F20000, F25178, F25430, F25479, F25834, F25929, F25959, F26170. BN REDDY COLONY: F21302, F21447, F21472, F21498, F21576, F21628, F21666, F21698, F21764, F21821, F21838, F21867, F21925, F21968, F22009, F22012, F22013, F22034, F22035, F22104. CHANDA NAGAR HYDERABAD: F15573, F16156, F20685, F26665, F26947, F26971, F27049, F27087, F27195, F27556, F27567, F27653, F27671, F27683, F27743, F27838, F27867, F27901, F27904, F27925, F27972, F28074, F28113, F28145, F28156, F28189, F28203, F28370, F30049. CHEVELLA: F8567, F8576, F8634, F8644, F8662, F8693, F8711, F8781, F8794. CHINTALMET-HYDERABAD: F14755. GILLELAGUDA-GAYATHRI NAGAR X ROAD: F13898, F14004, F14249, F14255, F14256, F14326, F14381. HAYATHNAGAR: F1082, F1089, F1156, F1187, F1192, F1285, F1299, F19, F48, F513, F70, F71. HYDERABAD-NEW MARUTHY NAGAR: F10604, F14079, F14210, F14361, F14439, F4764, F8002. HYDERABAD-SARASWATHI NAGAR: F11961, F12035, F12056, F12184, F12288, F13192, F13270, F13440, F8382. IBRAHIMPATNAM: F17190, F17216, F17245, F17267, F17297, F17550, F17562, F17585, F17736, F17769, F17809, F17978, F18172, F18196, IBHP#284/T3-MG, IBHP#374/T1-MG, IBHP#67/T4-MG, IBHP#786-MG. KARMANGHAT: F12915, F13133. KOTHAPET-NAGOLE ROAD: F15066, F16301, F19650, F25067, F25115, F25345, F25441, F25443, F25455, F25458, F25472, F25475, F25484, F25519, F25553, F25628, F25675, F25676, F25677, F25739, F25745, F25792, F25815, F25827, F25828, F25864, F25869, F25933, F25955, F25956, F25973. LBNAGAR HYDB: F19330, F19603, F19698, F19986, F20780, F20791, F22100, F22109, F22119, F22183, F22262, F22311, F22327, F22370, F22394. MADHAPUR: F11894, F11942, F11963, F12014, F12070, F12094, F12118, F12136, F12148, F12154, F12188, F12242, F12287, F12371, F12412, F12418, F12422, F12546, F12547, F12553, F12583. MANIKONDA: F19758, F34833, F36445, F36452, F36500, F36521, F36933, F37032, F37078, F37197, F37237, F37267, F37302, F37308, F37371, F37386, F37436, F37450, F37479, F37481, F37501, F37512, F37576, F37598, F37622, F37646, F37667, F37774, F37872, F38062, F38080, F38179, F38231, F38279, F38322, F38347, F38466, F38517, F38531, F38535, F38546, F38575, F38579, F38679, F38723, F38786, F38995, F41189, F41342, F41362, F41363, F41443, F41444, F41602, F41789, F41821, F41886, F41896, F41922, F41983, F42031, F42239. MANSOORABAD-HYDERABAD: F20577, F20666, F20799, F21016, F21040, F21161, F21266, F21395, F21416, F21418, F21441, F21463, F21475. MIYAPUR-MADHAVANAGAR COLONY: F12726, F12744, F12826, F12829, F12890, F12896, F12898, F12899, F12928, F12977, F12978, F13002, F13086, F13108, F13171, F13230, F13231, F14176, F14316. MUNUGANOOR: F1325, F1375, F1377, F1384, F1472, F1509, F1596, F1607, F1629, F1647, F1787. NAGOLE: F12164, F17543, F17626, F17697, F17748, F17749, F17750, F17805, F17848, F17885. NARSINGI-RR NAGAR: F15280, F15522, F15660, F15825, F15927, F16075, F16125, F16178, F16186, F16265, F16318, F16337, F16429, F16449, F16472, F16473, F16497, F16603, F16635, F16641, F16656, F16662, F16812. SAROOR NAGAR-HUDA COLONY: F6091, F6711, F6754, F6763, F6781, F6792, F6814, F6815, F7382. SHADNAGAR: F10034, F12380. SHAMSHABAD: F11180, F11239, F11330, F11466, F11502, F11555, F11632, GL/ADGL/SHBD/10. SHIVAGANGA COLONY-LB NAGAR: F10299, F10316, F10319, F10332, F10344, F10382, F10386, F10408, F10417, F10500, F10526, F10565, F10566, F10604, F10611, F10616, F10624, F10625, F10676. SUN CITY-HYDERABAD: F13782, F13820, F13885, F14069, F14085, F14114, F14174, F14232, F14244, F14306, F14335, F14342, F14343, F14349, F14371, F14483, F14508, F14529, F14545, F14554, F14597, F14619, F14671. THUKKUGUDA: F840, F854, F870, F899. TURKAYAMJAL: F5893, F5966, F6037, F6105, F6206, F6253, F6257, F6270, F6286, F6309, F6326, F6329, F6357, F6469, F7097. VANASTALIPURAM-PRASHANTI NAGAR: F8991, F9017, F9143, F9187, F9220, F9246, F9319, F9359, F9364. VANASTALIPURAM: F16449, F16591, F16895, F19996, F20052, F20121, F20129, F20140, F20169, F20208, F20254, F20262, F20304, F20400, F20412, F20415, F20476, F20517, F20554, F20593, F21367, VNTP#540-MG.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 22.12.2023 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, No 3-11-413/2, Shivaganga Colony, Siris Road, Above Karnataka Bank, LB Nagar, Hyderabad, Telangana - 500074. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 12.12.2023, 13.12.2023 & 14.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

Auction Date: 12.12.2023 - ANANDBAGH: F4351, F4356, F7331, F7337, F7401, F7448, F7458, F7477. BALANAGAR: F21526, F21639, F22057, F22129. BHAVANI NAGAR-KAPRA: F10464, F10486, F10534, F10579, F10581, F10605, F10606, F10618, F11229. HYDERABAD-ANAND NAGAR: F12355, F12356, F12635, F12647, F12737, F12745, F12795, F12838, F12893, F12931, F12936, F12960, F13048. HYDERABAD-DOVETON ROAD: F11510, F11540, F11621, F11660, F11700, F11707, F11798, F11834, F11835, F11868, F12580. KUKATPALLY-BHAGYANAGAR: F11966, F14156, F14202, F14208, F14333, F14462, F14507, F14533, F14549, F14558, F14571, F14589, F14591, F14679, F14781, F14853, F14891, F14892, F14904, F15740, F15877. KUKATPALLY-WESTERN HILLS: F11427, F11771, F11814, F11893, F11905, F11950, F11958, F11969, F11983, F12007, F12014, F12030, F12060, F12064, F12066, F12075, F12080, F12093, F12916, F12956, F12957, F8957. KUKATPALLY: 0640000316, F45659, F45951, F46548, F46570, F46600, F46607, F46628, F46686, F46832, F46898, F46957, F46970, F46991, F47047, F47088, F47098, F47154, F47228, F47338, F48731. MALKAJGIRI-VRINDAVAN COLONY: F7099, F7260, F7264, F7357. MALKAJGIRI: F13666, F13848, F13872, F13953, F13964, F14012, F14111. MEDIPALLY-VINAYAK NAGAR COLONY: F2737, F2788, F2840, F2921, F3001, F653. MIRJALGUDA-MALKAJGIRI: F12960, F13092, F13160, F13212, F13271, F13287, F13337, F13375, F13394, F13470, F13473, F13476. MOULALI-HOUSING BOARD COLONY: F10062, F6863, F8374, F8846, F8848, F8861, F9199, F9202, F9215, F9241, F9246, F9829. NACHARAM: F10086, F10149, F10340, F10392, F10423, F11544, F11546, F12042, F12059, F12156, F12229, F12255, F12739, F12767, F12826, F9872. NIZAMPET ROAD: F18423, F18521, F18530, F18716, F18730, F18775, F18845, F18948, F18957, F19062, F19156, F19176, F19221, F19222, F19223, F19232, F19251, F19257, F20117, F20216. RAMANTHAPUR-PRAGATHI NAGAR: F8191, F8205, F8382, F8385, F8401, F8451, F8527, F8552, F8561, F8623, F8671. RAMANTHAPUR: F19267, F19362, F19374, F19391, F19453, F19570, F19682, F19722. RANGA REDDY-KPHB MAIN ROAD: F15804, F15838, F15852, F15855, F15865, F15912, F16053, F16070, F16128, F16133, F16215, F16303, F16312, F16377, F16427, F16541, F16576, F16601, F16606, F16649, F16670, F16809, F16816, F16818, GL/RRKP/35.

Auction Date: 13.12.2023 - A S RAO NAGAR: F11228, F11321, F11353, F11453, F11470, F11503, F9781, F9839. ALWAL: ALWL#177-MG, F7580, F9702, F9769. CHINTAL: F17005, F17638, F17658, F20814, F20969, F21220, F21249, F21252, F21295, F21380, F21388, F21493, F22408. HYDERABAD-NEHRU NAGAR: F16111, F16297, F16435, F16447, F16527, F16537, F16615, F16630, F16692, F16735, F16846, F16891, F16900, F16937, F17103, F17155, F17302, F18431. HYDERABAD-PADMA NAGAR: F9246, F9283, F9325, F9400, F9461, F9468. JAGATHGIRIGUTTA: F16497, F16526, F16655, F16767, F16790, F16965, F16987, F17088, F17179. KUKATPALLY BUS STAND: 1442000102, F10005, F15576, F15686, F15763, F15779, F15790, F15909, F15914, F15929, F15988, F16028, F16029, F16041, F16099, F16106, F16127, F16140, F16149, F16160, F16175, F16177, F16198. KUKATPALLY-PRAGATHI NAGAR: F16360, F21753, F22360, F22384, F22543, F22600, F22603, F22652, F22654, F22655, F22686, F22689, F22690, F22703, F22719, F22931, F23932. KUSHAIGUDA: F11854, F11915, F12072, F12087, F12142, F12168, F12188, F12208, F12217, F12290. MALLAPUR-MEERPET VILLAGE: F11855, F12052, F12067, F12104, F12284, F12317, F12422, F12430, F12447, F12526, F13255. NAGARAM-ANDHRA PRADESH: F9398, F9534, F9620, F9685, F9873, F9902. OLD BOWENPALLY: F30000, F30254, F30327, F30329, F30421, F30446, F30449, F30485, F30499, F30525, F30544, F30569, F30588, F30667, F30675, F30717, F30723, F30842, F30860, F30863, F30869, F30886, F30891, F30901, F30953, F32010, F32239. SUCHITRA: F5851, F5927, F6095, F6114, F6328, F6369, F6521, F6645, F6647, F6678, F9008, F9061, F9217, F9224, F9239, F9273, F9278, F9355, F9370, F9392, F9409, F9410, F9419, F9436, F9462, F9471, F9490, F9510, F9524, F9527, F9534, F9536, F9551, F9571, F9588, F9593, F9598, F9605, F9635, F9642, F9701, F9733, F9750, F9770. SURARAM-ANDHRA PRADESH: F13226, F13570, F13992, F14001, F14071, F14072, F14085, F14168, F8470, GL/MBGL/SRRM/24. UPPAL-PRASHANTH NAGAR: F14174, F14567, F14601, F14790, F14940, F14960, F14983, F15006, F15009, F15094, F15804, F15938. WEST MARREDPALLY: F10754, F12723, F12724, F12763, F12774, F12983, F12994, F13004, F13094, F13103, F13156, F13157, F13161. YAPRAL: F10299, F10308, F10362, F10364, F13376, F13536, F13543, F13563, F13638, F13649, F13736, F13742, F13825, F13973, F14044, F14080, F14122, F14191, F14241. YELLAREDDYGUDA-HANUMAN NAGAR: F10057, F10071, F10072, F10196, F9501, F9699, F9856, F9979.

Auction Date: 14.12.2023 - BODUPPAL-ANDHRAPRADESH: F22674, F22897, F23044, F23106, F23117, F23137, F23142, F23181, F23230, F23301, F23313, F23362, F23414, F23428, F23459, F23463, F24582. BOWNPALLY-CHINNA THOKATTA: F17331, F17400, F17445, F17601, F17779, F17809, F17919, F17939, F17987. DIAMOND POINT(SECUNDERABAD): F10350, F10383, F10384, F8305, F9726, F9741, F9854, F9855, F9856, F9858, F9886, F9895, F9898, F9916, F9947. GAJULARAMARAM: F1295. GHATKESAR: F10073, F10112, F10141, F10158, F10190, F10193, F10198, F10258, F5356, F5540, F6692, F8431, F9986, GKSR#321/T1-MG. GUNDLAPOCHAMPALLY: F573, F677. MEDCHAL: F14024, F16282, F16693, F16704, F16735, F16895, F16904, F17037, F17065, GL/MDHL/36. THIRUMALGHERY: F7173, F8524, F8661, F8696, F8697, F8698, F8729, F8753, F8804, F8851, F8852.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 23.12.2023, 26.12.2023 & 27.12.2023 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, Plot No:57, P & T Colony, Beside Raymonds Show Room, Thirumalghery Village, Secunderabad, Telangana - 500015. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# బీఆర్ఎస్- కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ

**పలు ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద. ఇరు పార్టీల నేతల ఘర్షణ పోలీసుల లాఠీఛార్జ్**

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లను తమ ఓటును వినియోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్- కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ నెలకొంది.వివరాల్లోకి వెళ్తే.. మల్కాజిగిరి నియోజకవర్గం లోని మౌలాలి డివిజన్ ఆడమ్స్ స్కూల్ వద్ద టిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు అనుచరులు తమ కార్యకర్తలపై దాడి చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఆడమ్స్ స్కూల్ పోలింగ్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.

వరంగల్ జిల్లా: పాలకుర్తి నియోజకవర్గం మైలారంలో టెన్షన్ మొదలైంది. రాయపర్తి మండలం మైలారం పోలింగ్ కేంద్రం దగ్గర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అనుకూలంగా-వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలు చేస్తున్నారు. ఇరువురిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. రెండు వర్గాలు పరస్పర దాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. గాయపడిన వారు గుగులోతు యాకన్న, చిర్ర శీనుగా పోలీసులు గుర్తించారు. సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూర్‌లో ఓటర్లు ఆందోళనకు దిగారు. పట్టణ ప్రాంతాల నుంచి గ్రామాలకు రప్పించి ఓట్లు వేస్తే డబ్బులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారని ఓటర్లు గ్రామంలో ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటలైన ఓటర్ స్లిప్‌లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూన్నారని ఓటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆకునూర్ రోడ్డుపై ఆందోళన చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులను చెదరగొట్టి ఓట్లు వేసేందుకు ఓటర్లను





పోలీసులు పంపించారు పాతబస్తీలోని హుస్సేనిహాలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ అభ్యర్థి సోదరుడు సలీంపై ఎంఐఎం నాయకులు దాడి చేశారు. ఎన్నికల సందర్భంగా గురువారం మధ్యాహ్నం చోటా బజార్ ప్రాంతంలోని ఓషియన్ పబ్లిక్ స్కూల్ వద్ద ఉన్న పోలింగ్ బూత్‌ను సలీం పరిశీలించడానికి వెళ్లాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఎంఐఎం నాయకులు సలీంకు ఎదురుపడడంతో వాగ్వాదం నెలకొంది. చివరకు ఇది ఇరువర్గాల మధ్య గొడవకు దారి తీసింది. ఈ ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడికి చేరుకున్న పోలీసులు సలీంను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘర్షణ నేపథ్యంలో చార్మినార్ వద్ద పోలీసు బలగాలను భారీగా మోహరించారు.

## మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. అయితే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 4గంటలకు పోలింగ్ ముగిసింది. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలైన సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, ఆసిఫాబాద్, అశ్వారావుపేట, భద్రాచలంలో పోలింగ్ ముగిసింది. అలాగే మరో గంటలో తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ ముగియనుంది. 5గంటల లోవు పోలింగ్ స్టేషన్ల వద్ద ఉన్న క్యూలో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉటుందని అధికారులు తెలిపారు. ఓటింగ్ గడువు సమయం సమీపిస్తుండడంతో పలు ప్రాంతల్లో ఓటర్లు బారులుతీరారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చెదురుమదురు సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మధ్యాహ్నం 3గంటల వరకు 58.38 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే కొత్తగూడెం నియోజకవర్గంలో 49.7 శాతం, భద్రాచలం నియోజకవర్గంలో 63శాతం, పినపాక నియోజకవర్గంలో 63 శాతం, ఇల్లందు నియోజకవర్గంలో 56.9 శాతం, అశ్వారావుపేట నియోజకవర్గంలో 63.75శాతం పోలింగ్ నమోదైంది. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో 64శాతం, చెన్నూరులో 60.7శాతం, మంచిర్యాలలో 54.36శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## యురేనియం ప్లాంటు గల గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి**

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి: కడప జిల్లా వేములపల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యురేనియం ప్లాంట్ కు భుములు ఇచ్చిన రైతులను ఆదుకోవడంతో పాటు ప్లాంటు పరిసర 7 గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు ఆకంపెనీతో పాటు ప్రభుత్వ పరంగా అవసమరైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈయురేనియం ప్లాంటుకు సంబంధించిన వివిధ అంశాలపై గురువారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సియండి డా.సికె అసనానితోపాటు సంబంధిత శాఖల అధికారులతో సిఎస్ సమీక్షించారు.ఈప్లాంటు ద్వారా తీసిన యురేనియం ఖనిజాన్ని తదుపరి ప్రాసెసింగ్ నిమిత్తం హైదరాబాదులోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్సుకు పంపడం అక్కడి నుండి దేశవ్యాప్తంగా వివిధ న్యూక్లియర్ ఇంధన అవసరాలకు వినియోగించడం జరుగుతోంది. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి దేశ న్యూక్లియర్ అవసరాలకు తగిన మెరుగైన యురేనియంను వెలికితీసే ప్లాంటు ఏర్పాటుకు భూములు ఇచ్చిన రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు.7 గ్రామాలు అనగా వేల్పుల,మబ్బు చింతలపల్లి,రచ్చకుంటపల్లి,భూమయ్యగారిపల్లి,తుమ్మలపల్లి,కెకె కోట్ల మరియు కానం గ్రామాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని



స్పష్టం చేశారు. ఈసమావేశంలో ముఖ్యంగా ప్లాంటు ఏర్పాటుకు భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉద్యోగాల కల్పన, 4వ రీచ్ లో ప్లాంటు విస్తరణ,కాల్యుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు,కంపెనీ ద్వారా సిఎస్ఆర్ నిధులతో తాగునీరు,విద్యా,వైద్య,పశు సంవర్ధక పరంగా తగిన వసతుల కల్పన, రహదారు సౌకర్యాలు, మొక్కలు పెంపకం వంటి అంశాలపై చర్చించారు.

యురేనియం ప్లాంటుకు సంబంధించిన ఈ 7 గ్రామాలకు ప్రత్యేకంగా ఒక కేంద్రీయ విద్యాలయాన్ని,ఒక మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అదే విధంగా పశువుల సంరక్షణకై ఒక పశువైద్య డాక్టరును కూడా అందుబాటులో ఉంచాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారని సిఎస్ డా.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. కావున దీనిపై వెంటనే ఆయా గ్రామాల్లో పూర్తి స్థాయిలో ఒక సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని కడప జిల్లా కలక్టర్ తో పాటు విద్యా,వైద్య, పశుసంవర్ధకశాఖల కార్యదర్శులను సిఎస్ ఆదేశించారు.ఈ ప్లాంటు తదుపరి విస్తరణకు సంబంధించి అనుమతులు, కొన్నినిబంధనల్లో సడలింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరువున కూడా కేంద్ర ప్రభుత్వానికి,కేంద్ర స్థాయిలోగల బోర్డుకు లేఖ వ్రాయనున్నట్టు సిఎస్ పేర్కొన్నారు.ప్లాంటు విస్తరణకు సంబంధించి భూసేకరణకు అవసరమైన నిధులను రెవెన్యూశాఖ వద్ద డిపాజిట్ చేస్తే ఆయా గ్రామాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించేందుకు సహకరించేలా ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని యుసిఐఎల్ అధికారులకు సిఎస్.జవహర్ రెడ్డి సూచించారు. ఇంకా ఈ సమావేశంలో యురేనియం ప్లాంటుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సికె అసనాని మాట్లాడుతూ 2022-23లో యుసిఐఎల్ తరవున కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్) కింద 7 గ్రామాల్లో 2కోట్ల రూ.లకు పైగా ఖర్చు చేసి వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అదే విధంగా కనక్ట్ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ప్లాంటు పరిసర గ్రామాల్లో వైద్య సౌకర్యాలను మెరుగు పర్చేందుకు 35 లక్షల రూ.ల నిధులను సమకూర్చినట్టు పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయాన్నిమంజూరు చేయించ గలిగితే సిఎస్ఆర్ నిధులతో ఆ విద్యాలయ భవనాలు నిర్మించేందుకు కృాషి చేస్తామని చెప్పారు.

ఈసమావేశంలో రాష్ట్ర వ్యవసాయ,పశుసంవర్ధక,మత్స్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, వులివెందుల ఏరియా డెవల్మెంట్ అథారిటీ సిఇఓ అనిల్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి డా.ఎన్ గుల్జార్,రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్,అదనవు పిసిసిఎఫ్ శాంతిప్రియ, జాయింట్ చీఫ్ ఇన్విరాన్మెంటల్ ఇంజనీరు కె. శ్రీరామూర్తి, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు యురేనియం ప్లాంటుకు భూములిచ్చిన 7 గ్రామాల రైతులు తరవున కృష్ణారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.అలాగే వీడియో లింక్ ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన యం.టి.కృష్ణబాబు,కడప జిల్లా కలక్టర్ వి.విజయ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటేసిన సినీతారలు

# హాయ్ నాన్న వెరీ వెరీ మెమరబుల్ ఫిల్మ్

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్ గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్గా నటిస్తుండగా, బేబీ కియారా ఖన్నా కీలక పాత్రలో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ



భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ వైజాగ్ లో హాయ్ నాన్న ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. వైజాగ్ తో నాది ప్రత్యేకమైన అనుబంధం. ఇక్కడి అమ్మాయిని పెళ్లి చేసుకున్నానని కాదు. నేను చేసిన యాక్షన్ చిత్రాలు మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే సీడెడ్లో బాగా ఆడాయి. ఎంటర్టైనింగ్ సినిమాలు యూఎస్, హైదరాబాద్లాంటి యారియాల్లో బాగా ఆడాయి. అయితే జానర్ ఏదైనా అన్ని సినిమాలు బ్రహ్మాండంగా ఆడిన ప్రాంతం వైజాగ్. ఈ రకంగా వైజాగ్ తో నాకు ప్రత్యేకమైన అనుబంధం వుంది. డిసెంబర్ 7న వైజాగ్ లో ప్రతి మూలనుంచి అందరూ థియేటర్స్ కి వెళ్లి హాయ్ నాన్న చూడాలి. సినిమాలన్నీ కూడా గొప్ప బ్లాక్ బస్టర్ అయిపోయి ఇకపై డిసెంబర్, జనవరి నెలలు సినిమా పండగ నెలలుగా డిక్లేర్ చేసేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇన్ని సినిమాలు వున్నాసరే డిసెంబర్ 7న వస్తున్న హాయ్ నాన్న ఎప్పటికీ మీ మనసులో నిలిచిపోతుందని పూర్తి నమ్మకంతో చెబుతున్నాను. విరాజ్, మహి, యష్ణ, జస్టిన్ ఈ టీం అందరూ కూడా మీ మనసులో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుంటారు. హాయ్ నాన్న హాయిగా ఉండబోయే సినిమా. నాని ఏడిపించేస్తాడు ఇదొక ఎమోషనల్ ఫిల్మ్ అనుకుంటున్నారు కదా.. కాదు.. మీ కళ్ళల్లో నీళ్ళు కూడా ఆనందంగా తిరుగుతాయి. ఆనందభాష్పాలు తెప్పించే సినిమా ఇది. థియేటర్ కి వెళ్లి ఎలాంటి ఎడ్రినాలిన్ ఫీలవ్వల్లో అలాంటి ఎడ్రినాలిన్ మొదటి నుంచి చివరి వరకూ ఒక ప్రేమకథలో కుదిరితే ఎలా వుంటుందో అది హాయ్ నాన్నలో చూస్తారు. దర్శకుడు శౌర్యువ్ మొదటి సినిమా ఇది. ఇంత గొప్ప అవుట్ ఇచ్చిన శౌర్యని చూస్తుంటే చాలా గర్వంగా అనిపిస్తోంది. బేబీ కియరా నటన మీ అందరిని అలరిస్తుంది. అలాగే శ్రుతి హాసన్ ఒక స్పెషల్ సాంగ్ చేసింది. డిసెంబర్ 7.. థియేటర్స్ లో కలుద్దాం. హాయ్ నాన్న వెరీ వెరీ మెమరబుల్ ఫిల్మ్. ప్రామిస్ అన్నారు .

# డంకీ చూడటానికి భారీ సంఖ్యలో వస్తున్న ఫ్యాన్స్



షారూక్ ఖాన్, రాజ్ కుమార్ హిరాణి కాంబినేషన్లో రూపొందిన భారీ చిత్రం డంకీ. ఈ సినిమా డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో వందలాది మంది షారూక్ ఖాన్ అభిమానులు డిసెంబర్ నెలలో ఈ సినిమాను తమ మాతృదేశమైన భారత్లో చూడటానికి ఇక్కడకు వస్తుండటం విశేషం. డంకీ సినిమాలో ఆకట్టుకునే విజువల్స్, భావోద్వేగాలు విదేశాల్లోని వారికి తమ మాతృదేశానికి సంబంధించిన మధుర స్మృతులను గుర్తుకు తెచ్చాయి. దీంతో వారు తమ కుటుంబాలు, సన్నిహితులతో కలిసి ఈ క్రిస్మస్ పండుగ సీజన్లో డంకీ సినిమాను చూసి ఆ యూనిక్ ఎక్స్పీరియెన్స్ని పొందటానికి తహతహ లాడుతున్నారు. ఇలా ప్రపంచం నలు మూలల నుంచి వచ్చిన అభిమానులు తమ అభిమాన కథానాయకుడు నటించిన డంకీ సినిమా గ్లోబల్ సెలబ్రేషన్స్ చేయటానికి సిద్ధంగా ఉన్నారు. షారూక్ ఖాన్ సినిమాలను ఆడియెన్స్కు కనెక్ట్ అయ్యేలా ప్రమోట్ చేయటానికి ఆయన అభిమాన సంఘాలు వినూత్న మార్గాలను అన్వేషిస్తుంటాయి. డంకీ విషయంలోనూ అలాంటి మార్గాన్నే వారు ఎంచుకున్నారు. ఈ సినిమాలో ఆసక్తికరమైన ట్విస్ట్ ఏంటంటే, షారూక్ పాత్ర తన ప్రియమైన వారి కోసం సరిహద్దులను దాటుతుంది. కొందరు సరిహద్దులను దాటటానికి అక్రమైన మార్గాలను ఎంచుకుంటుంటారు. కానీ ఇక్కడ అభిమానులు సరిహద్దులను దాటటానికి చట్ట బద్ధమైన మార్గాలను ఎంచుకుంటారు. ప్రియమైన వారి కోసం ఎంత దూరమైనా వెళ్లాలనేది సినిమా మెయిన్ థీమ్. అదే సెంటిమెంట్ ఫ్యాన్స్ ఫాలో అవుతున్నారు.



తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికల పోలింగ్ రాష్ట్రవ్యాప్తంగా జోరుగా కొనసాగుతోంది. కొన్ని చోట్ల ఈవీఎంల మొరాయింపు మినహా ప్రశాంతంగా కొనసాగుతోంది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఉదయాన్నే పోలింగ్ బూత్లకు చేరుకుని తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్, ఆయన భార్య ప్రణతి, తల్లి షాలిని, ఐకాన్స్టార్ అల్లు అర్జున్ జూబ్లీహిల్స్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఓటు వేసేందుకు భార్య సురేఖ, కుమార్తె శ్రీజతో కలిసి వచ్చిన మెగాస్టార్ చిరంజీవి క్యూలో నిల్చున్నారు. జూబ్లీహిల్స్లోనే ఎమ్మెల్సీ కవిత ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎస్సార్నగర్లోని నారాయణ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 188లో రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్రాజ్ కుటుంబ సమేతంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు.

హైదరాబాద్ లో సినీ ప్రముఖులు ఓటు వేయనున్న పోలింగ్ బూత్ ల వివరాలు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సర్వం సిద్ధమయింది. రేపు ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. పోలింగ్ నేపథ్యంలో నగర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంది. పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. మరోవైపు సినీ ప్రముఖులు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.


















# ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన కొత్త సినిమా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం).హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటించారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను



మేకర్స్ ఇవాళ అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు.

90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను ది గోట్ లైఫ్ లో చూపించబోతున్నారు. పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా ది గోట్ లైఫ్ కావడం విశేషం. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రమిది. ది గోట్ లైఫ్ సినిమా గురించి దర్శకుడు బ్లెస్సీ మాట్లాడుతూ – ది గోట్ లైఫ్ యూనివర్సల్ అప్పీల్ ఉన్న సబ్జెక్ట్. ఈ కథను వీలైనంత సహజంగా చూపించడాన్ని ఒక సవాల్ గా తీసుకున్నాం. వాస్తవ ఘటనల ఆధారంగా చేసిన రచన ఇది. ఒక వ్యక్తి జీవితంలో జరిగిన అనూహ్య ఘటనలను ప్రేక్షకులకు వాస్తవిక అనుభూతిని కలిగించేలా తెరకెక్కించే ప్రయత్నం చేశాం. ది గోట్ లైఫ్ సినిమాను పలు దేశాల్లోని లొకేషన్స్ లో లార్జ్ స్కేల్ లో రూపొందించాం. ఇలాంటి సినిమాను థియేటర్స్ లోనే చూడాలి. అప్పుడే ఆ అనుభూతి కలుగుతుంది. ఏప్రిల్ 10న మీ ముందుకు సినిమాను తీసుకొస్తున్నాం. అన్నారు.

నటీనటులు – పృథ్వీరాజ్ సుకుమారన్, హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే తదితరులు నటిస్తున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044